



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 347 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ శనివారం జులై 12 2025

## బీఆర్ఎస్ నాయకుల మాటలు మితిమీరుతున్నాయి

**-కర్ణాటక తరహాలో పవర్ షేరింగ్ లేదన్న మల్లు భట్టి విక్రమార్క**

**- కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని మండిపాటు**



కర్ణాటక తరహాలో తెలంగాణలో పవర్ షేరింగ్ లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వంలో అందరం టీమ్ వర్క్‌తో పని చేస్తున్నామని ఆయన అన్నారు. ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ పనితీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు మితిమీరుతున్నాయని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, ప్రజల్లోకి వెళ్లడం లేదని విమర్శించారు. రూ. 2 లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది తమ ప్రభుత్వం నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. రేషన్ కార్డు ఆధారంగానే రుణమాఫీ చేసినట్లు చెప్పారు. సన్న బియ్యం విజయవంతమైందని, గతంలో వలె పక్కదారి పట్టడం లేదని ఆయన అన్నారు. ఉచిత బస్సులకు మహిళల నుంచి మంచి స్పందన వస్తోందని ఆయన పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మూసీ సుందరీకరణ పనులు ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతాయని హామీ ఇచ్చారు. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ పనులు జరిగితీరుతాయని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తోందని తెలిపారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశమే లేదని ఆయన వ్యాఖ్యానించారు

## హైకోర్టులో సిద్ధరామయ్యకు ఊరట

**-కాంగ్రెస్ నేతలపై బీజేపీ పరువునష్టం దావా**

**-'అవినీతి రేటు కార్డు' ప్రకటనపై బీజేపీ దావా**

**-కేసును తాత్కాలికంగా నిలిపివేసిన హైకోర్టు**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు హైకోర్టులో భారీ ఉరట లభించింది. ఆయనపై బీజేపీ దాఖలు చేసిన పరువునష్టం కేసును హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. 2023 ఎన్నికల సమయంలో... 'అవినీతి రేటు కార్డు' ప్రకటనపై బీజేపీ పరువునష్టం కేసు దాఖలు చేసింది. ఇందులో సిద్ధరామయ్య, రాహుల్ గాంధీ, డీకే శివకుమార్ పేర్లను చేర్చింది. బీజేపీ లంచం తీసుకున్నట్టు 2023 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. కర్ణాటకలోని బీజేపీ ప్రభుత్వంలో పదవులు, కాంట్రాక్టులకు లంచాల రేట్లను నిర్ణయించిందని ఆరోపించింది. ఈ ప్రకటన ద్వారా తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీశారంటూ బీజేపీ పరువునష్టం దావా వేసింది. ఈ కేసును ధర్మాసనం తాత్కాలికంగా నిలిపివేయడంతో కాంగ్రెస్ నేతలకు భారీ ఊరట లభించింది.



## రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై ఫోకస్ పెట్టాం:

**-మన దేశానికి అతిపెద్ద ఆర్థిక వనరు జనాభానే అన్న చంద్రబాబు**

**-అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతమేనన్న సీఎం**

**-జనాభా పెరుగుదలను తాను సమర్థిస్తున్నానని వ్యాఖ్య**



మన దేశానికి అతి పెద్ద ఆర్థిక వనరు జనాభా అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో జనాభా పడిపోతోందని చెప్పారు. అతి ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశం అని అన్నారు. మన దేశ జనాభా 143 కోట్లు కాగా... చైనా జనాభా 130 కోట్లు అని చెప్పారు. అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతం మాత్రమేనని.... 2.1 శాతం ఫర్టిలిటీ రేటు ఉంటేనే రీప్లేస్ మెంట్ ఉంటుందని... లేకపోతే రోజురోజుకూ జనాభా తగ్గిపోతుందని తెలిపారు. మన దేశంలో బీహార్ లో ఫర్టిలిటీ రేటు 3 శాతంగా ఉందని, ఏపీలో 1.7 శాతానికి చేరుకుందని చెప్పారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారని... ఇప్పుడు ఎక్కువ జనాభా ఉన్న దేశాలకు గౌరవం దక్కుతోందని చంద్రబాబు అన్నారు. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే... స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు లేదనే చట్టాన్ని తాను తీసుకొచ్చానని... ఇప్పుడు జనాభా పెరుగుదలను తానే సమర్థిస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై దృష్టి సారించామని తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సులో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## హిందీ నేర్చుకుంటే మరింత బలపడతాం



ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీని నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దక్షిణ భారతీయ సినిమాలలో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు, నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.

తన సినిమాలో "ఏ మేరా జహా" అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ, మాతృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు.

హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఆయన ఉద్ఘాటించారు. విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాలలో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాతృభాషల పట్ల గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివర్ణించారు. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్‌కు చెందిన రాణప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి భాషా జీవ భాష, మాతృ భాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు దేశం నివ్వెరపోయేలా ఉన్నాయి: పయ్యావుల

**-సిట్ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్న పయ్యావుల**

**-ఐటీ ప్రొఫెషనల్స్ తో బాక్సులకు బాక్సుల డబ్బులు తరలించారని ఆరోపణ -బుగ్గన బుర్రకథలు ఆపాలని హితవు**

ఏపీ లిక్కర్ స్కామ్ పై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్యం కుంభకోణానికి సంబంధించి సిట్ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. లిక్కర్ స్కామ్ లో ఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సుల డబ్బులు తరలించారని ఆరోపించారు. యావత్ దేశం నివ్వెరపోయేలా లిక్కర్ స్కామ్ లో వాస్తవాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఉదయ్ భాస్కర్ రెడ్డి దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టాడని... ఆయనపై కేసులు పెట్టి తీరతామని అన్నారు. బంగారుపాళ్యంలో జగన్ పర్యటన సందర్భంగా ట్రాక్టర్ ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని మండిపడ్డారు. ట్రాక్టర్ లాక్కొచ్చి చేసిన ట్రిక్స్ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయని తెలిపారు. వైసీపీలో అస్తిత్వం కోసం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని... వెటకారం తగ్గించుకోవాలని, ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలని హితవు పలికారు. జగన్ రోడ్డు మీదకు వస్తే తలకాయలు కానీ, మామిడికాయలు కానీ పగలాల్సిందేనని చెప్పారు.




## టీటీడీలో ఇతర మతస్తులను ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలి: బండి సంజయ్

టీటీడీలో అన్యమతాలకు చెందిన ఉద్యోగులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ ఆనవాయతీని ఎందుకు కొనసాగిస్తున్నారని అన్నారు. అన్యమతస్తులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆయన తిరుమల వచ్చారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

కరీంనగర్ లో ఇప్పటికే భూమిపూజ చేసిన స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలని బండి సంజయ్ కోరారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. సనాతనధర్మ పరిరక్షణ కోసం అందరూ కలసికట్టుగా ఉండాలని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ధూపదీప నైవేద్యాలకు నోచుకోలేని పురాతన ఆలయాలను గుర్తించి, టీటీడీ నిధులను కేటాయించి వాటిని అభివృద్ధి చేయాలని కోరుతున్నానని అన్నారు. కొండగట్టు అంజన్న, ఇల్లందకుంట రామాలయం ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.

ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందునే ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోందని సంజయ్ అన్నారు. స్వామిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు సరికాదని అన్నారు. బొట్టు పెట్టుకుని వెళితే మసీదులు, చర్చిల్లో ఉద్యోగాలు ఇస్తారా అని ప్రశ్నించారు.



# జిల్లా సమగ్రాభివృద్ధి కై సిపిఐ జిల్లా మహాసభలు

అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బద్వేల్ పట్టణ సమితి కార్యవర్గ సమావేశం బద్వేలు పట్టణంలోని జే.వి. భవన్ లో పొంగూరు నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్ మాట్లాడుతూ కడప జిల్లా సమగ్ర అభివృద్ధిని



ఆకాంక్షిస్తూ బద్వేల్ లో భారత కమ్యూనిస్టు పార్టీ కడప జిల్లా 25 వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభలు నందు నాయకులు.కార్యకర్తలు ఉద్యమ స్ఫూర్తితో పనిచేసి జయప్రదం చేయాలని ఆయన కోరారు.సంపద సృష్టిలో బాగస్వామ్యమవుతున్న కార్మికులు, కర్షకులను దోపిడీ చేసే చట్టాలకు వ్యతిరేకంగా సిపిఐ ఉద్యమిస్తున్నది. దళితులపై, మహిళలపై, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను సిపిఐ ఖండిస్తుందని ఆయన తెలిపారు. విభజన హామీలయిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కై పోరాటాలను సాగిస్తుంది. అతివృష్టి, అనావృష్టితో అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతను ఆదుకోవాలని, రాయతీలను పునరుద్ధరించి వ్యవసాయరంగాన్ని పరిరక్షించాలని ఉద్యమిస్తున్నది. కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలయిన సూపర్ సిక్స్ అమలు చేయాలని పోరాటం చేస్తున్నది. నిత్య కరువు కాటకాలు తో తల్లడిల్లుతున్న సీమ గొంతు తడిపేందుకు పెండింగ్లో ఉన్న గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, రాజోలి, వెలిగొండ, జిల్లాలో గండికోట, వామికొండ, సర్వరావయసాగర్, పైడిపాలెం, చిత్రావతి, మైలవరం, బ్రహ్మం సాగర్,ఎస్.ఆర్ 1,2 బుగ్గవంక ప్రాజక్టులు పూర్తి చేసి పంటకాల్వల నిర్మాణం చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు నిదులు, నికర జలాలు కేటాయించాలని దశలవారిగా ఉద్యమిస్తున్నది.జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజనిక్షేపాలు ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వంద సంవత్సరాలకు సరిపడు ముడిసరుకు అందుబాటులో ఉన్నదని నివేధికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రత్యక్షంగా 25వేల మందికి, పరోక్షంగా 1లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కుఫ్యాక్టరీ స్థాపన పాలక ప్రభుత్వాల ఎన్నికల హామీలుగా మిగిలాయి తప్ప ఆచరణలో నిర్మాణం జరగడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఏపిఐఐసి



పేరుతో సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు కల్పించిన దాఖలాలు కన్పించడం లేదు. జిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా గతంలో బాగా నడిచిన చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, పేపర్ మిల్. కెమికల్ ఫ్యాక్టరీలు, ఆయిల్ మిల్లులు అనేకం మూతపడ్డాయి తిరిగ చేస్తున్నది.ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి. బాలు. మునిరత్నం. పడిగే వెంకటరమణ. విజయమ్మ. రమణయ్య. కొండయ్య. జి.ఎల్. నరసింహా. తదితరులు పాల్గొన్నారు,



# బాలు కలామిత్ర మండలి ఏర్పాటు

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: వేల పాటలు పాడి తెలుగు భాషను, శైలిని కాపాడటం లో శ్రీ పతి పండితరాద్యుల బాలసుబ్రమణ్యం తనదైన ముద్రను వేశారని ఎస్ పి బాలు కళా మిత్రమండలి సభ్యులు పాలడుగుల సతీష్ అన్నారు, ప్రస్తుత తరుణం లో ట్రాక్ సింగింగ్ విధానం, మరియు సంగీత విభావరి కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలతో పెడ త్రోవ పట్టిందని, ప్రేక్షకులకు స్వచ్ఛమైన సంగీతాన్ని, సంగీత వాయిధ్యాలతో అందించాలనే ఉద్దేశ్యం తో బాలు కళా మిత్రమండలి అనే సంస్థను ఏర్పాటు చేశామన్నారు,బాలు స్మృతి లో అనే సంగీత విభావరి కార్యక్రమాన్నిశనివారం సాయంత్రం బీవీ ఆర్ కళా కేంద్రంలో ఏర్పాటు చేశామని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు హాజరై సంగీత కార్యక్రమాన్ని అశ్వాదించాలని కోరారు.

మరో సభ్యుడు గాయకుడు శరత్ మాట్లాడుతూఆ పాత మధురాలు,పాత పాటల ప్రేమికుల కోసం బాలు గారి జ్ఞాపకార్ధం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు,మరో గాయకుడు తణుకు రాజు మాట్లాడుతూ కారణ జన్ములైన ఎస్ పి బాలు గారు పాడినన్ని పాటలు ఎవ్వరూ పాడలేరని, దశాబ్దాల కాలంలో తన గాత్రం తో బాలు గారు తెలుగు ప్రజలను అలరించారని అన్నారు...ఈ కార్యక్రమానికి బివియర్ కళా కేంద్రం అధ్యక్షులు తమకు అన్ని విధాల చేయూత అందిస్తున్నారని అన్నారు. ఈ సమావేశం లో సభ్యులు కామేష్, శేషారెడ్డి, మురళి పాల్గొన్నారు

# కార్మిక హక్కులకై పోరాటాలు

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: కార్మిక హక్కులకై త్యాగాలు, పోరాటాలు చేసిన చరిత్ర ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సొంతమని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ పేర్కొన్నారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 74 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం డిపో వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని డిపో లో ఘనంగా నిర్వహించారు. డిపో కమిటీ అధ్యక్షులు చోడగిరి వెంకటరమణ తొలుత యూనియన్ జెండాను ఎగరవేసారు. అమరజీవి కపర్థీ విగ్రహానికి ఆర్టీసీ సీనియర్ ఉద్యోగి డి.ఎస్.ఎన్.రెడ్డి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ప్రైవేటు బస్సు రూట్లను, బస్సులను జాతీయం చేసి ఏపీఎస్ ఆర్టీసీ వంటి ప్రభుత్వరంగ రవాణా వ్యవస్త ఏర్పాటుకు బీజం వేసిన పోరాటం తాడేపల్లిగూడెం నుండి ప్రారంభం అయ్యిందని అన్నారు. ఒకప్పుడు యజమానుల వెట్టి చాకిరీలో నలిగిపోతున్న ప్రైవేటు బస్సు కార్మికులను విముక్తి చేసి, ఆర్టీసీ ఏర్పాటు ద్వారా కార్మికులకు గౌరవ ప్రదమైన జీవితాన్ని అందించిన ఘనత అలనాటి ఎఐటియుసి నాయకత్వానిదే అన్నారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు తిరిగి కార్మికులను వెట్టి చాకిరీలోనికి నెట్టుతాయని , కోడ్ ల రద్దు కోసం పోరాడాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం, సంక్షేమం కోసం పోరాడిన చరిత్ర ఎంప్లాయిస్ యూనియన్ దేనని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎనిమిది గంటల పనిదినాన్ని , 12 గంటల షిఫ్ట్ విధానాన్నీ ప్రవేశ పెట్టిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిపో కమిటీ అధ్యక్షుడు సి.హెచ్. వెంకట రమణ, డిపో సెక్రటరీ కే.శ్రీనివాస్, యూనియన్ నాయకులు ఆర్.ఎల్.కుమారి, బి. నరసింహులు, కే .శ్రీను, సలేషా , మనోహర్, వీరన్న, గ్యారేజ్ కమిటీ నాయకులు శివ, భాషా, సువర్ణ రాజు, మురళి, నాయకత్వం వహించారు . సుమారు 100 మంది కార్మికులు పాల్గొన్నారు.

**బొలిశెట్టి హామీ:**



ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 74 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిపో కమిటీ నాయకులు, కార్మికులు శుక్రవారం బొలిశెట్టి శ్రీనివాస్ ను కలిసి ఆర్టీసీ కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలను వివరించారు. దానిపై

సానుకూలంగా స్పందించిన బొలిశెట్టి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంప్లాయిస్ యూనియన్ 74 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మికులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సహకారంతో స్వర్ణాంధ్ర

## -శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:ప్రజలు సహకరిస్తే రాష్ట్రం స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా అవతరిస్తుందని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక పురపాలక కార్యాలయంలో పి 4 కార్యక్రమంలో భాగంగా వివిధ రాజకీయ నాయకులతో పాటు వివిధ సంఘాలు, వాణిజ్య వ్యాపారస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పి4 లో భాగంగా బంగారు కుటుంబం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుండి 9496 కుటుంబాలను గుర్తించామని వీరందరికీ ఆర్ధికంగా స్థిరపడిన కుటుంబాలు బంగారు కుటుంబంలోని సభ్యులను ఆదుకోవాలని ఆయన కోరారు. వ్యాపారస్తులు,పారిశ్రామికవేత్తలు, వైద్యులు, న్యాయవాదులు తమ సహాయ సహకారాలు బంగారు కుటుంబాలకి అందించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో లూటీ అయిన రాష్ట్రానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. కరోనా సమయంలో రూ 70 లక్షల వెచ్చించి ప్రజలందరకు సహాయ సహకారాలు అందించామని, అదేవిధంగా ప్రజలందరి సహకారం అందితే మరిన్ని బంగారు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు

రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక స్థితిగతులు లేని పేదవారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రిసహకరించాలన కోరారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వలవల బాబ్జి, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ ఆర్డీవో కతీఫ్ కౌసర్ భనో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు కూటమి సభ్యులు పాల్గొన్నారు.



# కె.జి.బి.వి ను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు

## విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ.. సమస్యలను అడిగి తెలుసుకొన్న..: బత్తుల పద్మావతి

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నందు గల మర్రిపాడు మండలం లోని మర్రిపాడు కె.జి.బి.వి ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విద్యార్థులతో ముఖాముఖితో సంభాషించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. బాలికల కు వారి హక్కులు,జీవించే హక్కు, భావప్రకటన హక్కు, రక్షణ హక్కు బాలికల సంరక్షణ అభివృద్ధి కి సంబంధించిన చట్టాల మీద అవగాహన మరియు దేశ నాయకుల జీవిత చరిత్రలను స్ఫూర్తి ధాయకంగా తీసుకుని బాలికలు గొప్ప ఆశయం ఏర్పరుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు.అదేవిదంగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.. విద్యార్థులు ఉన్నత మైన భావాలతో ఉండాలని అందరికీ 1098 తెలిసి ఉండాలని మరియు సెల్ఫ్ ప్రొటెక్షన్ స్కిల్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. అనంతరం స్టాక్ రిజిస్టర్స్ ను మరియు విద్యార్థులు అటెండెన్స్ ను మరియు ఉపాధ్యాయుల అటెండెన్స్ వెరిఫికేషన్ చేసి డ్రాప్ అవుట్ చిల్డ్రన్స్ పై ప్రత్యేకమైన



శ్రద్ధ వహించాలని ప్రత్యేక బాలబాలికలు తప్పనిసరిగా స్కూల్ జీవితాన్ని అనుభవించాలని దానికి సిబ్బంది కృషి చెయ్యాలని ప్రిన్సిపాల్ కి తెలియజేశారు .అలాగే మధ్యాహ్న భోజన పథకమును పరిశీలించి, వాటి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థిని లకు భోజనం వడ్డించి వారి తో కలిసి సహపంక్తి భోజనం చేసారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ మరియు వంటగదులను , స్టోర్ రూం లను పరిశీలించారు. పాఠశాల సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి అన్నీ రికార్డులను పరిశీలించారు. ఈ సంవత్సరం మంచి ఫలితాలు సాధించాలని



కోరుతూ కార్యక్రమాన్ని ముగించారు ఈ కార్యక్రమం నందు జి.సీ.డి.ఓ మమత మేడం మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## సీనియర్ పాత్రికేయులు

# సూరంపూడి మృతి

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: సీనియర్ పాత్రికేయుడు, ఉత్తమ ఉపాధ్యాయుడు, మంచి నటుడు, వక్త, కళాకారుడు, రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం నిర్వాహకులు , అందరికీ ఆత్మీయులు ఈనాడు రమణగా పేరొందిన సూరంపూడి వెంకట రమణ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించారు. విజయవాడ సమీపంలోని తాడిగడప వద్ద గురువారం రాత్రి పదిన్నర ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన వాహనం ఆయనను ఢీ కొట్టింది. ఆయన జేబులో ఉన్న రంగస్థల కళాకారుల సంక్షేమసంఘం ఆహ్వానంలోని ఫోన్ నంబర్లను బట్టి సమీపంలోని వ్యక్తులు సమాచారం ఇచ్చారు. కుటుంబసభ్యులు హుటాహుటిన ఆయన్ను ఆస్పత్రికి తరలించినా అప్పటికే ఆయన కన్నుమూసినట్లు తెలిసింది.ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రి లో శు క్రవారం పోస్ట్ మార్టం నిర్వహించారు. అనంతరం అంత్య క్రియలు నిర్వహిస్తామని వారి కుమారుడు పవన్ సంతోష్ చెప్పారు. సూరంపూడి మరణం తీరని లోటు సీనియర్ పాత్రికేయులు సూరంపూడి వెంకటరమణ మరణ వార్త విని పలువురు పాత్రికేయులు పట్టణ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఐజేయు కార్యదర్శి దోసనపూడి సోమ సుందరం సూరంపూడి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని ఆవేదనను వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం ఏరియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమ్మిశెట్టి రంగ సురేష్, ప్రధాన కార్యదర్శి బుజ్జి బాబు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# అభివృద్ధికి అడ్డుపడితేచెప్పుతో కొడతా

## కొట్టుకు బొలిశెట్టి హెచ్చరిక

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధికి అడుగడుగున ఆటంకం కలిగిస్తూ ప్రజా ప్రతినిధులపై ఇష్టానుసారంగా నోటికి వచ్చినట్లు మాట్లాడటం వారి అవివేకాన్ని బట్టబయలు చేస్తుందని, అవినీతికి అడ్డాగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణ మరో మారు తనపై వ్యాఖ్యలు చేస్తే చెప్పుతో కొట్టి బుద్ధి చెబుతామని రాష్ట్ర విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఘాటుగా హెచ్చరించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో మాజీ ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణ రాజకీయ లబ్ధి కోసం హరిరామ జోగయ్య చెంతన చేరి వారినే నిండా ముంచిన స్వార్థ రాజకీయపరుడు కొట్టు అన్నారు. ఆస్తులను సైతం తన హయాంలో అక్రమంగా తనయుడు పేరు పై పన్నులు వేయించుకుని ఆర్జించిన ఘనుడు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు మాట్లాడే అర్హత కొట్టుకు లేదని నియోజకవర్గంలోని ఫ్లై ఓవర్ నిమిత్తం ప్రభుత్వం రూ. 18 కోట్లకు అనుమతులు ఇస్తే అక్రమంగా రూ. 34 కోట్లకు బిల్లులు వేయించి, తద్వారా రూ.5 కోట్లను ఆర్జించి సొంత ఇల్లు నిర్మించుకున్న ఘనుడు కొట్టు అన్నారు. లంచాలను ఆశించి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల అమృత పథకం పనులను, అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఊరంతా తవ్వి వదిలిన గోతులను కూటమి ప్రభుత్వ హయాంలో పూడికలు చేశామని తెలిపారు. ఎమ్మెల్యే స్థాయిలో ప్రజలకు అవసరాలను తీర్చవలసిన బాధ్యత కొట్టు సత్యనారాయణకు లేదని అన్నారు. గడిచిన ఐదేళ్లలో లంచాలకు కక్కుర్తి పడి అభివృద్ధిని విస్మరించిన వ్యక్తి కొట్టు అన్నారు. వారి హయాంలో అధికారాన్ని దుర్వినియోగం చేసి పురపాలక ఆస్తులను సైతం వెంకటేష్ రెసిడెన్సి ద్వారా అక్రమంగా చేజిక్కించుకున్నారని ఆరోపించారు. ఈ నివాసంలో రైల్వే రోడ్డు ఆనుకుని 10 అడుగులు అక్రమంగా ఆక్రమించారని ఆయన నిలదీశారు. ఈ విషయాలను నిలదీస్తే వారిపై కక్ష సాధింపులు చేస్తున్నామని ఆరోపిస్తారని అన్నారు. గతంలో ఈ నివాసనికి రూ 25 లక్షల మున్సిపల్ పనులను సైతం ఎగవేసిన చరిత్ర వారిది అన్నారు. ఎన్నికలలో కొట్టు బాధితులమని తెలుపుతూ అనేకమంది తమ వద్దకు వచ్చారని వారి వద్ద నుండి ఉద్యోగాల పేరుతో లంచాలను వసూలు చేసిన లెక్కలు తమ దగ్గర ఉన్నాయని అన్నారు. ఎన్నికలలో గెలిచి కూడా ఆస్తులు అమ్ముకుని ప్రజల కు సేవలందిస్తున్న




కుటుంబం తనదని అటువంటిది తమ పై బియ్యం అమ్ముకుంటున్నారన్న ఆరోపణ చేయడం హాస్యాస్పదం అన్నారు. శశి కాలేజీ వద్ద అక్రమంగా ఆస్తులను కైవసం చేసుకున్న చరిత్ర వారిది అన్నారు. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని సొంత సోదరునిపై కూడా అధికార దాహాన్ని తీర్చుకున్న చరిత్ర హీనుడు కొట్టు అని అన్నారు.



## వైయస్సార్ సిపి నాయకుడు రామచంద్రప్పని పరామర్శించిన వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప

అక్షర విజేత మడకశిర
రోడ్డు ప్రమాదంలో గాయపడిన మెలవాయి ఎంపీటీసీ భర్త రామచంద్రప్పని గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొన్న మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప మడకశిర ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఎంపీటీసీ భర్త రామచంద్రప్పని పరామర్శించిన మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచిస్తూ అన్ని రకాలుగా వైయస్ఆర్ సీపీ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు అలాగే 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు వారితోపాటు జిల్లా అధికార ప్రతినిధి ఆనందంగారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్ ,మందలపల్లి సర్పంచ్ గుడిబండ మండల ఉపాధ్యక్షులు అశ్వంత్ ,మండల సెక్రెటరీ అంజలి తదితరులు పాల్గొన్నారు

## 'శాకాంబరీ దేవి' గా బలుసులమ్మవారు



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం గ్రామ దేవత అయిన బలుసులమ్మ అమ్మవారిని ఆషాడ మాసం సందర్భంగా శుక్రవారం శాకంబరీ దేవిగా అలంకరించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా అమ్మవారిని ప్రజలు ఆరాధిస్తారు. మండల, పట్టణ పరిసర ప్రాంతాల నుంచే కాక దూర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారి ని దర్శించుకున్నారు. వృత్తి, వ్యాపార, ఉద్యోగ, వ్యవసాయ రంగాలలో తమకు అన్ని విధాల అండగా ఉండాలని తమ కుటుంబాలను ఎల్లప్పుడూ కాపాడాలని కోరుతూ కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ చైర్మన్ శ్రీరంగం అంజిబాబు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

### -శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం గ్రామ దేవత బలుసులమ్మ అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆషాడ మాసం సందర్భంగా పది టన్నుల కూరగాయలతో అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించారు. శాసనసభ్యులు శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరుల్లి వర్తక సంఘం సహకారంతో అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించాలని ప్రజలందరూ దర్శించుకుని అమ్మ ఆశీస్సులు పొందాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు తలపెట్టిన దైవ కార్యక్రమానికి జాతరకు పట్టణ ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. శ్రీరంగం సత్యనారాయణ వారి కుటుంబ సభ్యుల సహకారంతో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో పాలూరి వెంకటేశ్వరరావు, పట్నాల రాంపండు ఉన్నారు. తొలిత ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో చైర్మన్ అంజిబాబు, కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ స్వాగతం పలికారు.

## ఫోటోగ్రాఫర్లకు అవగాహన సదస్సు



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు కొత్త కెమెరాలు టెక్నాలజీ, అత్యాధునిక లెన్స్ లు ఫోటోగ్రఫీ లో మెలకువలు పై వర్క్ షాప్ నిర్వహించారు. మొదటిగా ప్రెసిడెంట్, చైర్మన్, సెక్రెటరీ జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ఫ్యూజీ ఫిల్మ్ కంపెనీ వారు ఫోటోగ్రాఫర్లకు అవగాహన కల్పించారు. వ్యాపార అభివృద్ధికి దోహదపడడానికి మరింత ఉపయోగపడతాయి ఈ నూతన టెక్నాలజీ. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో ఫోటోగ్రాఫర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ ఆంధ్ర తమిళనాడు స్టేట్స్ హెడ్ రూపేష్ , టెక్నికల్ ఎవెంజర్స్ విజయ రెడ్డి ,ఎక్స్ అంబాసిడర్ తీరు పాల్గొన్నారు. ఫ్యూజింగ్ ఫిలిం వర్క్ షాప్ కి వచ్చిన మేనేజ్మెంట్ వారికి మెమొంటో ఇచ్చి శాలువా కప్పి సత్కరించిన ది తాడేపల్లిగూడెం ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ చైర్మన్ మరడాని రాము, అధ్యక్షులు కాపాక గంగాధర్, సెక్రెటరీ అయితం ప్రసాద్, తూర్పుగోదావరి పశ్చిమగోదావరి జిల్లా అసోసియేషన్ వారిని కూడా సత్కరించడం జరిగింది. తాడేపల్లిగూడెం ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ చైర్మన్ ఎం.రాము ప్రెసిడెంట్ కే గంగాధర్, సెక్రటరీ అయితం ప్రసాద్ , ట్రెజరర్ మండా పవన్, వైస్ ప్రెసిడెంట్ మురళి, భాను ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ పడాల శ్రీను, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే మద్దిపాటి



గోపాలపురం అక్షర విజేత, విద్యుత్ షాక్ తో యువకుడు మృతి కుటుంబాన్ని అండగా ఉంటాను అన్న నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాడు వెంకటరాజు, గొల్లగూడెం సమీపంలో కేబుల్ లో పనిచేస్తున్న మందపాటి రాజేష్ అనే యువకుడు శుక్రవారం యధావిధిగా తన పని తను చేస్తూ ఉన్న తరుణంలో విద్యుత్ షాక్ తగిలి కింద పడిన యువకుడిని తన సహాయకులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గం మధ్యలోనే యువకుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శి రాజేష్ పని చేస్తున్నా సంస్థ నుంచి 1,50,000 అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొందడంతో రాజేష్ కు ఐదు లక్షల రూపాయలు అందేలా చేసే బాధ్యత తనదని ఆయన పేర్కొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్ గా బొడ్డేటి విజయ్ కుమార్



అక్షర విజేత గోపాలపట్నం:: కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్గా బొడ్డేటి విజయ్ కుమార్ ను ప్రభుత్వం నియమించింది,అయితే ఈ పదవి ని చేపట్టడం విజయ్ కుమార్ కు ఇష్టం లేదని,గత కొన్ని నెలలుగా ఈ పదవిని చేపట్టాల్సిందిగా ఇటు ఎమ్మెల్యే గణబాబు నుండి స్థానిక టిడిపి నాయకుల నుండి ఒత్తిడి పెరగడంతో తప్పనిసరి పరిస్థితులలో పిఏసిఎస్ చైర్మన్ పదవిని చేపట్టాల్సి వచ్చిందని స్థానిక టిడిపి కార్యకర్తలే గుసగుసలాడుకుంటున్నారు,గత కొన్ని సంవత్సరాలుగా బొడ్డేటి విజయ్ కు మాత్రం 89వ వార్డులో కార్పొరేటర్ గా సింహాసనాన్ని అధిరోహించాలని కోరిక బలంగా నాటుకుపోయింది,దీంతో వార్డు పరిధిలో అనేక ప్రజా ఉపయోగకర కార్యక్రమాలను చేస్తూ రైల్వే వాళ్లు కన్నెత్తి చూడని కొత్తపాలెం అండర్ ఫాస్ట్ వే కు రంగులని అద్ది వార్డు ప్రజలతో శభాష్ అనిపించుకున్నాడు,వార్డు ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉంటూ,వార్డు పరిధిలో పార్టీ కార్యక్రమాలను కూడా తన బుజస్కందాలపై వేసుకొని,ఇటు వార్డులోనే కాకుండా నియోజకవర్గ పరిధిలో కూడా స్థానిక ఎమ్మెల్యే గణబాబుకు కుడి భుజంగా ఉంటూ వస్తున్నాడు, ఈసారి కూడా విజయ్ ఆశలపై నీళ్లు జల్లుతూ కార్పోరేటర్ గా పోటీ చేసే అవకాశాన్ని వేరే వాళ్ళకి ఇచ్చే ఉద్దేశంతోనే ఈ పిఏసిఎస్ చైర్మన్ పదవిని అంటగట్టారని వార్డులో పలువురు అభిప్రాయపడుతున్నారు, ఏదేమైనా గోపాలపట్నం తెదేపా కార్యకర్తలకు ఇలాంటి ఘటనలు సర మామూలే.

## పోయిన వాహనాలను అప్పగించిన ఎఎస్ఐ గోవిందమ్మ

అక్షర విజేత. గోపాలపట్నం:: బుధవారం జరిగిన గిరిప్రదక్షిణ లొ పోయిన వాహనాలను యజమానుల పిర్యాదు మేరకు క్రైం ఎసిపి లక్ష్మణరావు ఆదేశాలతొ వెస్ట్ క్రైం ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీనివాసరావు ఆద్వర్యంలో గోపాలపట్నం క్రైం ఎఎస్ఐ గోవిందమ్మ తన సిబ్బంది సహకారంతో వెతికి యజమానులకు అప్పగించారు, పోయిన తమ వాహనాలను సకాలంలొ తమకు అప్పగించిన ఎందుకు వాహన యజమానులు కమీషనర్ శంకబ్రత బాగ్చీ కి గోపాలపట్నం క్రైం సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.






## లారీలో మృతి చెందిన డ్రైవర్ వీరభద్రయ్య

అక్షర విజేత నాదెండ్ల
నాదెండ్ల మండలం అనారోగ్య సమస్య తీవ్రం కావడంతో తాను పనిచేస్తున్న పనిచేస్తున్న ట్రాలీలోనే డ్రైవర్ తుది శ్వాస విడిచిన సంఘటన మండలంలోని గణపవరం గ్రామంలో చోటుచేసుకుంది. నాదెండ్ల ఎస్సై జి. పుల్లారావు తెలిపిన వివరాలు ప్రకారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం, వావిరాల గ్రామానికి చెందిన దంతాల వీరభద్రయ్య(60), చిలకలూరిపేట లోనే ఒక ట్రాలీకి డ్రైవర్గా పనిచేస్తున్నాడు. ప్రతినెల నెల చివరిలో జీతం తీసుకుని ఇంటికి వెళ్లి నాలుగైదు రోజులు ఉండి తిరిగి డ్యూటీ కి వస్తుంటాడు. గురువారం వావిరాల గ్రామం నుండి చిలకలూరిపేట వచ్చి ట్రాలీని తీసుకొని నరసరావుపేటలో మిషన్ ఎక్కించుకొని గణపవరంలో మిల్లులో మిషన్ దించేందుకు శుక్రవారం వచ్చాడు కూలీలు లేకపోవడంతో ట్రాలీని మిల్లులోనే పెట్టి ఓనర్ కు ఫోన్ చేసి తనకు ఆరోగ్య సమస్య బాగాలేదని తెలపడంతో ఓనర్ బజార్ కి వెళ్లి టాబ్లెట్లు తెచ్చుకొని వేసుకోమని చెప్పారు. దీంతో వీరభద్రయ్య బయటికి వెళ్లి గ్యాస్ ట్రబుల్ టాబ్లెట్లు తెచ్చుకొని వేసుకుని ట్రాలీలో పనుకున్నాడు. మధ్యాహ్నం సమయంలో ట్రాలీ ఓనర్ ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తలేదు ట్రాలీ వద్దకు వచ్చి చూడగా వీరభద్రయ్య ట్రాలీలోనే మృతి చెంది కనిపించాడు. వీరభద్ర కు భార్య కుమారుడు, కుమార్తె కలరు. వీరభద్ర కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు విచారించి మృతదేహాన్ని ప్రైవేటు వాహనంలో వావిలాల తరలించేందుకు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ పుల్లారావు తెలిపారు

## ఇంటి నివేశ స్థలం మంజూరుకి సచివాలయంలో మంజూరు చేసుకోవాలి

### -తాసిల్దార్ ఎస్.చంద్రశేఖర్



అక్షర విజేత చిలకలూరిపేట
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్ నందలి భాగంగా ఇంటి నివేశ స్థలం లేని నిరుపేదలందరూ కూడా మీ సమీప సచివాలయం ద్వారా ఇంటిని వేసి స్థలముకు మంజూరు పై అర్జీని దాకాలు పరుచుకోవాల్సిందిగా కోరడమైనది. అర్జితోపాటు కుటుంబమునకు జారీకాబడిన రేషన్ కార్డు, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు అర్జీ దాకాలు పంచుకోవాల్సిందిగా నాదెండ్ల మండల తాసిల్దార్ ఎస్.చంద్రశేఖర్ తెలియజేయడమైనది.

# ఏడాదిలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమం.. అభివృద్ధి కూటమిప్రభుత్వం చేసింది : ప్రత్తిపాటి





### - తల్లికివందనం. పింఛన్ల చెల్లింపులో ప్రభుత్వం చరిత్ర సృష్టించింది : ప్రత్తిపాటి.
### - 15 ఏళ్లు చంద్రబాబు అధికారంలో ఉంటే అందరికీ న్యాయం జరుగుతుంది : ప్రత్తిపాటి
### - మూడు గ్రామాల్లో రూ.80లక్షల అభివృద్ధిపనులు ప్రారంభించిన ప్రత్తిపాటి










అక్షర విజేత మానుకొండవారిపాలెం
తల్లికి వందనం.. పింఛన్ల పంపిణీ చెల్లింపులో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కూటమిప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, త్వరలోనే అన్నదాతా సుఖీభవ కింద అర్హత కలిగిన ప్రతిరైతుకు రూ.20వేల ఆర్థిక సాయం అందించనున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా శుక్రవారం ప్రత్తిపాటి చిలకలూరిపేట మండలంలోని మానుకొండవారిపాలెం, కుక్కపల్లివారిపాలెం, వేలూరు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత వేలూరులో రూ.38లక్షలతో %=.ఔ.నా% కింద మరమ్మతులు చేపట్టిన నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రత్తిపాటి పున:ప్రారంభించారు. కుక్కపల్లివారిపాలెంలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం మానుకొండవారిపాలెంలో రూ.32లక్షలతో చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణపనులకు శంఖుస్థాపన చేసి, సంగం డెయిరీ ఉత్పత్తిదారులకు స్వయంగా బోనస్ పంపిణీచేసి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.

**అర్హులకు పథకాలు అందకపోతే సచివాలయసిబ్బంది.. అధికారులే బాధ్యులు**

ఏడాదిలో కూటమిప్రభుత్వం చేసిన మంచి.. అభివృద్ధి దేశంలో మరే ప్రభుత్వం చేయలేదన్న ప్రత్తిపాటి.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది, అధికారులదేనని స్పష్టంచేశారు. కూటమిప్రభుత్వం మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటే ప్రజలతో పాటు, రాష్ట్రానికి కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉన్నంతో ప్రజలకు మంచి చేయడానికి ముఖ్యమంత్రి ఎంతగానో తపన పడుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వంపై.. చంద్రబాబు నాయకత్వంపై అసంతృప్తి లేకుండా అందరూ ఓర్పు సంయమనంతో ఆలోచించాలన్నారు. మానుకొండవారిపాలెం నాయకులు గట్టిగా వెంటపడి ప్రజల సమస్యతీర్చాలని పట్టుబట్టినందునే వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు కేటాయించామన్నారు. గ్రామంలోని మిగతా అభివృద్ధి పనుల్ని కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామన్నారు.

**గతంలో చేసిన మంచి చెప్పుకోలేకే ఓడిపోయాం**

చేసిన మంచిని చెప్పుకోవడంలో విఫలమయ్యే గతంలో టీడీపీ ఓడిపోయిందని, ఇప్పుడు ప్రజలు వాస్తవాలు గ్రహించి ప్రభుత్వ పనితీరుపై తమ అభిప్రాయాలు చెప్పాల్సిందేనని ప్రత్తిపాటి చెప్పారు. తాను మంత్రిగా ఉన్నా కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం కాళ్లు అరిగేలా తిరిగానన్న ప్రత్తిపాటి, ఐదేళ్లలో రూ.4,200కోట్లు ఖర్చుపెట్టి ప్రజలకు మంచి చేశానన్నారు. గతపాలకులు.. గత ప్రభుత్వం మరలా రాకూడదనే ధృఢచిత్తంతో ప్రజలు కూటమిప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. సుపరిపాలనలో కూటమిప్రభుత్వం తొలి అడుగు మాత్రమే వేసిందని, చంద్రబాబు.. పవన్ కల్యాణ్ నాయకత్వం రాష్ట్రాన్ని, ప్రజల్ని కష్టాల నుంచి తప్పకుండా గట్టెక్కిస్తుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. పవన్ కల్యాణ్ కూడా చంద్రబాబు నాయకత్వంపై గట్టినమ్మకంతో ఉన్నారన్నారు. గ్రామాల్లోని ఎన్.ఆర్.ఐలు, వ్యాపారులు పీ-4లో భాగస్వాములై పేదల్ని ఆదుకోవాలని ప్రత్తిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, షేక్ టీడీపీ కరీముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, కందుల రమణ, అంబటి సొంబాబు, కొండ్రగుంట్ల శ్రీను, బొంత దాసు, కట్టా వెంకటేశ్వర్లు, కందిమల్ల రాజేశ్వరి, కిల్లి వీర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# సీఎం.ఆర్.ఎఫ్ సాయం లక్షలాది పేదకుటుంబాల్లో వెలుగులు నింపుతోంది : ప్రత్తిపాటి

### - 54 మంది లబ్ధిదారులకు రూ.35.17లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి.
### - ముఖ్యమంత్రి సహాయ నిధి సొమ్మును పేదలకు ఇవ్వడానికి జగన్ కు మనసురాలేదు : ప్రత్తిపాటి





అక్షర విజేత చిలకలూరిపేట
ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎమ్.ఆర్.ఎఫ్) సాయం లక్షలాది పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని, ప్రాణాంతక వ్యాధులతో బాధపడేవారికి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శుక్రవారం ఆయన తన నివాసంలో పలువురు లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 54 మందికి మొత్తం రూ.35.17లక్షల విలువైన చెక్కుల్ని అందించిన అనంతరం ప్రత్తిపాటి వారితో మాట్లాడారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండేవారు అనారోగ్యసమస్యలతో మంచం పడితే, ఆ కుటుంబాలు దిక్కుతోచని స్థితికి చేరుకుంటాయన్న ప్రత్తిపాటి, పేదల కన్నీళ్లు, కష్టాలు తెలిసిన వ్యక్తి కనుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ సాయంతో వారిని ఆదుకుంటున్నాడన్నారు. జగన్ తాను ముఖ్యమంత్రి కాగానే సీఎం.ఆర్.ఎఫ్ పంపిణీని నిలిపేసి, పేదల ఉసురుపోసుకున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి సొమ్మును కూడా పేదలకు ఇవ్వడానికి జగన్ కు మనసు రాకపోవడం నిజంగా దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమలా రవి, మద్దిబోయిన శివ, గ్రామ, వార్డు వివిధ హోదాలలో నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



## విశాఖలో జాప్ విస్తృత స్థాయి సమావేశం. పాల్గొన్న రాష్ట్ర, జిల్లా కార్యవర్గం.

అక్షర విజేత,విశాఖపట్నం/ పాడేరు:
లజర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) అడ్వైజర్ కమిటీ చైర్మన్ ఉప్పల్ లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు ఏ రవీంద్రబాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు అవనాపు సత్యనారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) విశాఖపట్నం ఎంవీపీ కాలనీలో గల గిరిజన భవనంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు కీలకఅంశాలపై నిర్ణయాలు తీసుకున్నట్టు జాప్ నాయకులు తెలిపారు.ఈ సమావేశం అనంతరం విశాఖపట్నం జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ఎన్నికైన కేఎం కీర్తన్ ప్రధాన కార్యదర్శి జె వి కె అప్పలరాజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి కె మాధవ్ ని కలవగా కమిటీని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు,జర్నలిస్ట్ అసోసియేషన్ ఆప్ ఆంధ్ర ప్రదేశ్ తరఫున ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ యు జె కార్యదర్శి బి ఎస్ ఎస్ శశి విశాఖపట్నం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

---

# ముఖ్యమంత్రి ఆలోచనను అధికారులు సమర్థవంతంగా అమలుచేయకుంటే ఎలా? : ప్రత్తిపాటి

### - రోజుకి 300 క్వింటాళ్లు మాత్రమే కొంటే, నియోజకవర్గంలోని 99వేల క్వింటాళ్లు, రాష్ట్రంలోని నిల్వలన్నీ ఎప్పుడు కొంటారు? : ప్రత్తిపాటి
### - ప్రభుత్వం సదుద్దేశంతో చేపట్టిన కొనుగోళ్లలో జాప్యాన్ని, సమస్యల్ని పరిష్కరించాల్సిన అధికారులు ఉదాసీనంగా ఉండటమేంటి? : ప్రత్తిపాటి
### - రైతుల ఇబ్బందుల దృష్ట్యా, యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు జరిగేలా మంత్రితో మాట్లాడతాను : ప్రత్తిపాటి
### - యడ్లపాడు స్పైసెస్ పార్క్ పొగాకు కేంద్రంలో కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై యంత్రాంగంపై అసహనం వ్యక్తం చేసిన ప్రత్తిపాటి.



అక్షర విజేత చిలకలూరిపేట, ఎడ్లపాడు
యడ్లపాడు, చిలకలూరిపేట పొగాకు కొనుగోలు కేంద్రాల్లో 20 రోజుల్లో కేవలం 5వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారని, ప్రభుత్వ లెక్కల ప్రకారమే చిలకలూరిపేటలో 99వేల క్వింటాళ్ల నిల్వఉందని, ఇలా కొంటే మొత్తం పొగాకు ఎప్పటికి కొంటారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారుల్ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన యడ్లపాడు స్పైసెస్ పార్క్ లోని కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రైతుల సమస్యలు విన్న ప్రత్తిపాటి కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై అధికారుల్ని నిలదీశారు.

**కొనుగోళ్ల వివరాల నమోదులో జాప్యాన్ని నివారించండి..**

రైతుల, కొనుగోళ్ల వివరాలు నమోదు చేయడంలో జరిగే జాప్యాన్ని నివారించాలని, అవసరమైతే మాన్యువల్ గా వివరాలు తీసుకొని రైతులకు ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. ముఖ్యమంత్రి సదుద్దేశంతో రైతులకు న్యాయం చేయడానికి చేపట్టిన విధానంలోని లోపాల్ని సవరించాల్సిన బాధ్యత అధికారులేదనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

**రోజుకు 300 క్వింటాళ్లు కొంటే మొత్తం పొగాకు ఎప్పటికి కొంటారు?**

రోజుకు 300 క్వింటాళ్లు మాత్రమే కొనడంపై రైతులుతీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఇదేవిధంగా కొనుగోళ్లు జరిగితే మొత్తం పొగాకు ఎప్పుడు కొంటారని ప్రత్తిపాటి మార్క్ ఫెడ్ అధికారుల్ని నిలదీశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పొగాకు రైతులకు న్యాయం చేయాలని ప్రత్తిపాటి యంత్రాంగాన్ని ఆదేశించారు. సకాలంలో కూలీలు దొరక్క రైతులు పండాకును కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్నారని, దానికి కూడా క్వింటాకు రూ.4 నుంచి రూ.5వేలు చెల్లించేలా చూడాలన్నారు. కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడే మార్క్ ఫెడ్ ఎండీ ఢిల్లీ రావుతో మాట్లాడిన ప్రత్తిపాటి... ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాల్ని ఆయనకు తెలియచేశారు. మరలా పంటలు వేసే సమయం వచ్చినా కొనుగోళ్లు పూర్తికాకుంటే ఎలాగన్న ప్రత్తిపాటి... యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టి ఒక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అయినా రైతులకు న్యాయం చేయాలన్నారు.

యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు జరిగేలా మంత్రితో మాట్లాడతాను

యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు జరిగేలా సమస్యపై వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడితో మాట్లాడతానన్న ప్రత్తిపాటి, అవసరమైతే ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానన్నారు. చివరి ఆకు వరకు కొనాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు కాకుంటే ప్రభుత్వానికి ఎంతచెడ్డపేరు వస్తుందో యంత్రాంగం ఆలోచించాలన్నారు. సాంకేతిక కారణాలు.. సరుకు నాణ్యత... ఇతరత్రా అంశాలను సాకుగా చూపి, గొప్పపనిని నీరుగారుస్తూ, రైతులకు అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని ప్రత్తిపాటి హెచ్చరించారు. పొగాకు కొనుగోలు కేంద్రం పరిశీలనకు వెళ్లిన ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, పిచ్చయ్య, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి కొలుసు పార్థసారధి

**- నియోజకవర్గ ప్రజలంతా నా కుటుంబ సభ్యులు -ఇక నుండి ఆపదలో ఉన్న ప్రతీ కుటుంబానికి నా వంతు సహాయంగా రూ.5వేలు అందిస్తా**

**-బాధితులకు పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత నాది- రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

**-అగ్నిప్రమాదనికి గురైన ఇళ్ళ కుటుంబాలకు తమ సొంత నగదు సుమారు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేస్తా మంత్రి కొలుసు పార్థసారధి**

అక్షరవిజేత., నూజివీడు:–
నూజివీడు నియోజక వర్గంలో తరచూగా అగ్నిప్రమాదానికి గురై ఇళ్ళు కోల్పోయి నిరాశ్రయులు అవుతున్న కుటుంబాలను చూసి చలించిన మంత్రి ఇకనుండి అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన ప్రతీ కుటుంబానికి తన వంతు తక్షణ సహాయంగా రూ.5 వేలు అందిస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రమాదంలో ఉన్న కుటుంబాలను పరామర్శించి తక్షణ సాయంగా తమ సొంత నగదు రూ.5 వేలు బాదుతులకు అందిస్తానని మంత్రి కొలుసు పార్థసారధి ప్రకటించారు, ఇక నుండి అగ్నిప్రమాదం లో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి ప్రమాదానికి కారణాలు వారి వివరాలు తెలుసుకొని బాధితులకు పేరు పేరునా పరామర్శి వెంటనే అధికారులకు ఇళ్ళు నిర్మించమని ఆదేశించి, పక్కా ఇళ్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామన్నారు. ప్రాధాన్యతను బట్టి పక్కా ఇళ్లు నిర్మించాలని జిల్లా కలెక్టరు వారికి సూచిస్తామన్నారు. ప్రభుత్వం తరపున పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత తమదేనని భరోసా ఇచ్చారు, అంతే గాక బి, సి. ఇతర కార్పొరేషన్ నుండి కొంత ఆర్థిక సహాయం త్వరలో మంజూరు చేయించి ఇళ్ళు త్వరగా నిర్మించే బాధ్యత తీసుకుంటామన్నారు.
నియోజకవర్గములో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందే వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు వెంటనే అందేలా చూస్తామన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని తక్షణమే సహాయ సహకారాలు అందేలా




చూడాలని తెలుగుదేశం నాయకులను ఆదేశిస్తామన్నారు.అంతా ఒక సైన్యంలా నిలబడి ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలబడాలని మంత్రి సూచించారు.

# పెరుగుతున్న గోదావరి ఉధృతి

**గోదావరి నదికి భద్రాచలం వద్ద శనివారం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం**

**అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి-జిల్లా స్థాయిలో 1800 233 1044 నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**కుక్కునూరు, వేలేరుపాడు మండల కేంద్రాలలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**

**ప్రజలు ఎవ్వరు నదిలోకి వెళ్లవద్దు..ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటివి చేయరాదు-జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

అక్షరవిజేత., ఏలూరు:–
భద్రాచలం వద్ద గోదావరి నదికి శనివారం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. ప్రమాద హెచ్చరిక జారీ చేసిన వెంటనే ముంపు ప్రభావం ఉన్న ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ని కలెక్టర్ ఆదేశించారు. గోదావరి నదికి వరద ఉధృతి దృష్ట్యా ప్రజలెవ్వరూ నదిలోకి వెళ్లవద్దని, ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటివి చేయవద్దన్నారు. ప్రసవ సమయానికి దగ్గరలో ఉన్న గర్భిణీలను దగ్గరలోని సామజిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలని, ముంపు ప్రభావం ఉన్న ప్రాంతాలలోని గర్భిణీలు, వృద్ధులు,పిల్లలు, విభిన్న ప్రతిభావంతులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అవసరమైన టార్పాలిన్లు సిద్ధం చేయాలన్నారు. జిల్లాస్థాయిలో 1800 233 1044 నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కుక్కునూరు, వేలేరుపాడు మండల కేంద్రాలలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అవసరమైన టార్పాలిన్లు సిద్ధం చేసి, ప్రజలకు అందించాలన్నారు. దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో వరద పునరావాస కేంద్రం ఏర్పాటుచేసి, వరద నిర్వాసితులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించాలని, వైద్య శిబిరాలను కూడా ఏర్పాటుచేయాలన్నారు. పునరావాస కేంద్రంలో త్రాగునీరు, టాయిలెట్ల సౌకర్యం కల్పించాలని, వాటర్ ట్యాంకర్లు సిద్ధం చేయాలన్నారు. అత్యవసర సమయంలో వినియోగం నిమిత్తం మోటార్ బోట్లు, గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు నియమించిన ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలో ఎటువంటి ఆస్థి, ప్రాణ నష్టాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. వరద పునరావాస కేంద్రాలలో వినియోగం నిమిత్తం నిత్యావసర సరుకులు, కాయగూరలు సిద్ధం చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



వరద ఉధృతితో ముంపునకు గురైన కుక్కునూరు మండలం గొమ్ముగూడెం గ్రామాల ప్రజలను ముందు జాగ్రత్త చర్యగా దాచారం లోని ఆర్. అండ్ ఆర్ కాలనీకి కుక్కునూరు తహసీల్దార్ కె. రమేష్ కుమార్ తరలించారు.

# జర్నలిస్టుల సమస్యలపై మంత్రికి వినతి,

**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి,**

**,ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మహేశ్వరరావు,**

అక్షర విజేత,పాడేరు:
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు తాంగుల మహేశ్వరరావు, వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులతో గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణికు మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు,
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి పాత్రికేయ వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న ఆదివాసి జర్నలిస్టులందరికీ ఇల్లు స్థలాలు, అక్రిడేషన్, బస్సు పాస్, నూరు శాతం రాయితీ ఫీజులు, ఆరోగ్య భీమా, వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు, జర్నలిస్టులందరికీ వర్తించే హక్కులు చట్టాలను పరిరక్షించేందుకు ఉన్న జీవోలను అమలు చేయాలన్నారు, గిరిజన ప్రాంతంలో ప్రతి మండల కేంద్రంలో జర్నలిస్టులందరికీ ఇళ్లు స్థలాలు కల్పించాలని ప్రభుత్వాలు చెబుతున్న నేటికీ అది అమలు కావడం లేదన్నారు,
ఎన్ని కాలలో ప్రజలతోపాటుజర్నలిస్టులందరికీ పాలకొల్లు ఇస్తున్న హామీలు బుట్టదాకల వుతుందన్నారు,వృత్తిని నమ్ముకుని జర్నలిస్టుగా ఎన్నో సేవలు అందిస్తున్నారు, వారి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు, సానుకూలంగా స్పందించిన గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం నా వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు





# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలతో సాంస్కృతిక కార్యక్రమాలు

అక్షర విజేత గుడిబండ
మండల పరిధిలోని, పిసిగిరి గ్రామమునందు, శ్రీ లింగార్య అచల ఆశ్రమం ఆవరణములో, గురు పౌర్ణమి సందర్భంగా, బ్రహ్మశ్రీ ద్యావరప్ప, ఆశ్రమం ప్రతినిధి రాజన్న ఆధ్వర్యంలో, డ్రామా భజన కార్యక్రమము ,చిన్నారులతో వివిధ రకాల జానపద గీతాలు, నృత్యాలు, పాటలు, వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి నాగరాజు బి వి నాగభూషణ వి ఎస్ ఎస్ అధ్యక్షులు శివలింగప్ప మందలపల్లి చిక్కన్న ,తిమ్మరాజు, కట్ట ఇంటి సంగీతదర్శకులు,తిమ్మరాయప్ప,శివ గంగప్ప ధనుంజయ బాణద రంగప్ప, గ్రామ పెద్దలు, భజన మండలి ప్రతినిధులు మరియు గ్రామస్తులు ఇతర తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేరు జలాశయానికి 84 కోట్లు నిధులు మంజూరు పై హర్షం..



అక్షర విజేత. మాడుగుల
మండలం రాయిపాలెం వద్ద వున్న తెన్నేటి విశ్వనాథం ( పెద్దేరు జలాశయం) జలాశయ ఆధునీకరణ పనులకు సంబంధించి 84 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్దేరు జలాశయం కింద ఉన్న వేల ఎకరాల రైతులు కష్టాలను చూసిన నియోజకవర్గ శాసనసభ్యుడు బండారు సత్యనారాయణ మూర్తితో పాటు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ రాజు ప్రత్యేక చొరవ చూపించి ఇక్కడ విషయాన్ని ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుకి వివరించి ఎలాగైనా పూర్తిస్థాయిలో పనులు చేసే విధంగా నిధులు మంజూరు చేయాలని కోరడంతోపాటు జరిగిన అసెంబ్లీ సమావేశంలో కూడా ప్రస్తావించడంతో మంత్రి నిమ్మల రామానాయుడు చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఇక్కడ పరిస్థితులను వివరించారు. దీంతో 84 కోట్లు నిధులు ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు.. 2018 –19 లో ఎంజిఎన్ఆర్జిఎస్ పథకంలో వేసిన రోడ్డు పాత బకాయిలను 300 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. దీనికి కృషి చేసిన శాసనసభ్యులు బండారు, ఎంపీ సీఎం రమేష్, కేఎస్ఎన్ రాజు, మంత్రి నిమ్మల రామానాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి జలాశయం దిగవనున్న రైతులు తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. ఇంతటి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయడం ఇదే ప్రథమమని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు. జలాశయం వైస్ చైర్మన్ ఆర్లి గోవింద,మరియు జలాశయం చానల్స్ ప్రెసిడెంట్లు వైస్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.

# రాతన గ్రామంలోఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్ ను కలిసిన టిడిపి నేత మనోహర్ చౌదరి

తుగ్గలి
తుగ్గలి:తుగ్గలి మండలం పరిధిలోని రాతన గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని శు క్రవారం జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ను తెలుగుదేశం పార్టీ రైతు విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ పి. మనోహర్ చౌదరి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి. మనోహర్ చౌదరి మాట్లాడుతూ రాతన గ్రామంలో ప్రజల కోరిక మేరకు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అందుకు ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ లెటర్ ద్వారా తాము జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు .అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే రాతన గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటుకు అనుమతి లెటర్ పంపుతానని తెలిపారు.

# మంత్రాలయం పుణ్యక్షేత్రంలో నెల్లూరు జిల్లా జడ్జి

మంత్రాలయం
మంత్రాలయం పుణ్యక్షేత్రంలో శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు జడ్జి జింక రెడ్డి శేఖర్ గురువారం రాత్రి మంత్రాలయం వచ్చారు. శుక్రవారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. వీరికి గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, గంగపుత్ర సంఘం అధ్యక్షులు శాంతయ్య జడ్జి కి శాలువ కప్పి, రాఘవేంద్ర స్వామి చిత్రపటం ను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు పుట్టా శివ, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

